# మా అత్త

టి. శ్రీ బదరీ సత్యనారాయణరావు

★

నేను మాస్నేహితుడు బెజవాడలో చదువు కునేందుకు మా స్కూల్ దగ్గరగా ఓరూమ్ అద్దెకు తీసుకున్నాము, కాని ఆవూళ్ళో రామానగరంలో మా అత్తమామలు కాపురమున్నారు. మామామ తాలూకాఫీసులో పనిచేస్తూ న్నాడు గుమాస్తాగా. ఆయనభార్య వెర్రిది. మేము చిన్నప్పు డత్త మానము ఏడ్పిస్తూవుండేవాళ్లము. ఇప్పుడు ఇప్పుడు కూడ మధ్యమధ్య ఏడ్పిస్తూనే వుంటాము.

❖

ఆనాడు బెల్లంకొండవారి పాండవోద్యోగవిజములు దుర్గాకళామందిరములో. మేము వెళదామనుకున్నాముగాని చేతిలో చిల్లిగవ్వయినా లేదు. అప్పుడు మాకేమీ తోచక మారుతీసినిమారోడ్డున వస్తూన్నాము. అక్కడ బుకింగుఆఫీసుదగ్గర మామామ టికెట్టు కొంటూన్నాడు. అది మారావు కనిపెట్టి నాతో చెప్పాడు. చటుక్కున మా అత్తమాట జ్ఞాపకంవచ్చింది టోపీ వేద్దామని. మే మిద్దరము రూముకు వెళ్లాము. మారావుకు వేషంవేసి జరుపవలసిన కథయంతచెప్పి మా మామఇంటికి వెళ్లాం. అప్పటికి 8 గంటలు అయింది. నేను చాటుననుంచుని మాస్నేహితుడితో తలుపు కొట్టించా, లోపలనుంచి 'ఎవరండీ' యంటూ వచ్చింది మా వెర్రత్త.

మారా వీవిధంగానే చెప్పినపాఠ మొదలెట్టాడు.

రావు:—అమ్మా! వెంకమ్మగారంటె మీరేనా?

వెంకమ్మ:—అవునండి. మీరెవరండి?

రావు:—మాది స్వర్గలోకం. నాపేరు కచుడంటారు. మా తండ్రిగారు దేవేంద్రుడు పంపగా వచ్చాను.

వెంకమ్మ:—అలాగాస్వామి ఎన్నాళ్లకీ దీనురాలిపై కరుణగలిగింది. అలాకూర్చోండి స్వామీ. ఎందుకొచ్చారు?

రావు:—ఆ దంపతులు పడే కష్టాలు చూడలేకొచ్చాను వారుపంపగా.

వెంకమ్మ:—(కంగారుతో) ఏదంపతులు స్వామీ.

రావు:—ఇం కెవ్వరు? మీ యత్త మామలు.

వెంకమ్మ:—ఆ! ఏమిటీ!! మా అత్త మామలు స్వర్గంలో వున్నారన్నమాట. ఏం కష్టాలు పుడుతూన్నారు బాబు?

రావు:—ఏంకష్టములనిచెప్పనండీ, నిలువ నీడలేక హాలో లక్ష్మణాయని, కట్టుకు నేందుకు గడ్డ; తినేందుకు తిండిలేక ఏడుస్తున్నారు. వారు మాటిమాటికి మీమాటచెప్పి తృప్తి పొందుచున్నారు.

వెంకమ్మ:—(ఏడుస్తూ) అయ్యో! అత్తయ్యా!! అయ్యో! మామయ్యా!! నేను బ్రతికి

యుండగానే ఇన్నికష్టాలు పడతూన్నారా! యని మొదలెట్టింది. (నాకు నవ్వాగటంలేదు)

రావు:—ఏడిస్తే ఏం ప్రయోజనమమ్మా!

వెంకమ్మ:—ఏంచేయమన్నారుబాబూ!

రావు:—వారి వసతికోసం రు. 200 అయినా కావాలీ.

వెంకమ్మ:—(గడియారముచూచి) బాబూ ఆగండి, 8¾ గంటలైయింది. వారొచ్చే వేళయింది. అడిగిస్తా. నాదగ్గర 10 రూపాయలనోటుతప్ప మరేమిలేవు.

రావు:—కోపమొచ్చినట్లుఅభినయిస్తూ) ఆ! నేను బంట్రోతుననుకున్నావా? (అని లేవబోవును.)

వెంకమ్మ:—(భయపడుతూ) అయ్యాగ్రహించకండి. యీ దీనురాలిని మన్నించి ఏం చెయ్యమన్నారో చెప్పండి?

రావు:—పాపం ఏం చేస్తావు. నాకు వేళయింది. పోక తప్పదు. నీదగ్గర నోటుందన్నావుగా ఇలాతే. తరువాత మళ్లీ వస్తాను.

వెంకమ్మ:—(నోటు ఇస్తూ) ఈమాటొచ్చినప్పుడు ఆయనడిగి కావల్సినంత డబ్బిప్పిస్తా. అడిగాననిమాత్రం చెప్పండి.

రావు:—(తనలో) ఇక వుంటే లాభం లేదు. ఈమె మొగుడొస్తాడు. (ప్రకాశముగా) శలవుతీసుకుంటా. అని బయటపడ్డాడు. ఇక డ్రామాకు వెళ్లవచ్చనేసంతోషంతో ఆమాడి చెట్ల అంధకారములో అదృశ్యమైనాను.


# రు 750 లు బహుమానం

—: సిద్ధ తాయత్తు :—

దీన్ని ధరించినవారికి దుష్టగ్రహములచే కలుగు నష్టాలు తొలగిపోతవి. బాగా డబ్బు లభిస్తుంది. పేరు ప్రఖ్యాతులను సంపాదించుతారు. మంచి ఆరోగ్యం సుపుత్రులు కలుగతవి. వ్యాపారంలో జయం; ఇదీ అదేమిటి ఏది పట్టుకున్నా బంగారమౌతుంది. ఖరీదు 2-4-0 వెంటనే ఫలితాలివ్వటానికి ప్రత్యేకతాయత్తు రూ 5-10-0.

—: వశీకరణ యంత్రం :—

ఎలాంటివారినైనా లోబర్చుకోగల శక్తి నిస్తుంది. ఖరీదు 3-4-0.

వెన్వెంటనే శక్తి రావాలంటే 6-12-0 అవుతుంది ఖరీదు.

ఇది సరిగాదని ఋజువుచేసినవారికి రు 750-0-0 బహుమానం ఇవ్వబడును.

M. R. VERMAN, Post Box No. 27 (D. 937) AMRITSAR (INDIA)